


మెప్మా ఆర్‌పిపై విచారణకు ఆదేశం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

మహిళా సంఘాల డబ్బులు కాజేసిన మెప్మా ఆర్ పి హేమలతపై విచారణకు ఆదేశిస్తున్నట్లు మెప్మా పీడీ డి రవీంద్ర మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాజేసిన డ్వాక్రా మహిళల సొమ్మును రికవరీ చేయాలి" అను శీర్షికపై వివరణ. ఎం. లత వారు మెప్మా సంఘ సభ్యులను మోసం చేసి మరియు బ్యాంకు వారిని మోసం చేసి సుమారు కోటి రూపాయల వరకు నిధులను తన సొంత ఖాతాకు లేక సొంతంగా వాడుకున్నదని, సదరు వార్తా పత్రికలలో వచ్చిన వార్తా ప్రకారము . ఏం. లతా వారు 3 వ వార్డ్ పార్వతీపురం తిరుపతి నందు సంఘాలలో ఎంత మేరకు అవకతవకలు జరిగాయో తెలుసుకోనటటకు ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా వారు ఒక విచారణ కమిటిని నియమించి ఉన్నారు సదరు కమిటి రిపోర్ట్ ప్రకారము ఎవరేవురు ఇందులో ఉన్నారో లేదా సహకరించి యున్నా వారి అందరి పైన తగు శాఖ పరమైనా చర్యలుతీసుకోనున్నట్లు వెల్లడించారు

రూ.అరకోటి విలువైన ఎర్రచందనం స్వాధీనం

నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శేషాచలం అడవుల నుండి ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలిస్తున్న నెల్లూరు జిల్లా చేజర్ల వద్ద తిరుపతి టాస్క్ ఫోర్స్ అధికారులు అడ్డుకొని అరకోటి విలువైన 192 దుంగలు, నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేసి, ఒక కారు, మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ బందం స్థానిక ఎఫ్బీఓ ఐ.జనార్దన్ తో కలసి సోమవారం నుంచి నెల్లూరు జిల్లా చేజర్ల అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారని అధికారులు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున కలువాయి ఫారెస్ట్ బీటు పరిధి చేరుకోగా, అక్కడ ఒక కారు, ఒక మోటారు సైకిల్ తో కొంతమంది గుమికూడి కనిపించారన్నారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టేలోపు పారిపోయే ప్రయత్నం చేశారన్నారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు నలుగురిని చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారన్నారు. పట్టుబడ్డ వారిలో ఇద్దరిని తమిళనాడు వాసులుగాను, మరో ఇద్దరిని నెల్లూరు జిల్లా వాసులుగా గుర్తించామన్నారు. కారులో లోడ్ చేసిన ఎర్రచందనంతో పాటు సమీపంలో దాచి ఉంచిన వాటితో సహా 192 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ రూ.50 లక్షలుగా ఉంటుందన్నారు. ఈ ఘటన పై తిరుపతి ట్రాన్స్పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఎస్సై రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

తరలింపుకు అణువుగా.....



అధికారులకు పట్టుబడడం ఇప్పటివరకు మనం చూసాం. అయితే ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేయడానికి వీలుగా స్మగ్లర్లు వాటిని చిన్నపాటి పలకల రూపంలో, రిఫర్ల రూపంలో తరలించడం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతోంది. స్మగ్లర్ల ఎత్తుగడలకు ఎప్పటికప్పుడు పైఎత్తులు వేసే టాస్క్ ఫోర్స్ అధికారులు ఈ పరిణామం పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకుని ఎర్రచందనం అక్రమ రవాణా నిలువరిస్తారో వేచి చూడాలి.

కొనసాగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరులో రాష్ట్ర జిల్లా కమిటీల పిలుపు మేరకు ఏ.పీ. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె మంగళవారానికి మూడవ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఇంజనీరింగ్ కార్మికులు టెంట్లు లోనికి వెళ్లి కూర్చున్నారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె కొనసాగిస్తున్నారు. నాయకులు మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్,ఎక్స్ గ్రేషియా, దహన సంస్కారాలు పెంపు, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ,జీ.ఓ.నెం.36 ప్రకారం జీతాలు అమలు చేయాలని పై డిమాండ్లు అమలు చేసేంతవరకు తగ్గేదే లేదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.భాస్కర్, వై. సుబ్రహ్మణ్యం, కే.పోలయ్య, ఎస్.కె నయీమ్, ఎస్.కామేశ్వరరావు, సి.హెచ్.సుబ్బారావు, ఎం. రమణయ్య, మున్సిపల్ సంఘం గూడూరు పట్టణ కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, గౌరవా ధ్యక్షులు జోగి. శివకుమార్, గూడూరు పట్టణ సి.ఐ.టియు ప్రధాన కార్యదర్శి బి.వి. రమణయ్య పాల్గొన్నారు.



నాయుడుపేటలో... ఏ ఎ ీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో నాయుడుపేట మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెబాట పట్టారు.ఏళ్ల తరబడి జీతాలు పెంచకుండా అధికారులు నాయకులు కార్మికుల శ్రమను పట్టించుకోకపోవడంతో కార్మికుల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి బాధలు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలని నాయుడుపేట మున్సిపాలిటీ ఇంజనీరింగ్ కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు మంగళవారం టెంట్ వేసుకుని సమ్మె ప్రారంభించారు. జీతాలు పెంచే వరకు పోరాటం కొనసాగిస్తామని, సమ్మెలో ఉంటామని ఇంజనీరింగ్ కార్మికులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం,ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి.చెంగయ్య మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెలో ఉన్నారని అన్నారు.ఇంజనీరింగ్ కార్మికులంతా ఐక్యమత్యంతో సమ్మెలో పాల్గొనాలని అన్నారు. జీతాలు పెంచేంతవరకు పోరాటం కొనసాగించాలని అన్నారు. సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని అన్నారు. 16వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలోకి వెళ్లడం జరుగుతుందని అన్నారు.సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఉదతం చేసి డిమాండ్స్ ని పరిష్కరించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి శివకవి ముకుంద మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని సిఐటియు చేస్తున్న ఆందోళనలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు నాగరాజు, సీనయ్య, కాలేషా పాల్గొన్నారు.

టిటిడిలో 10వేలమంది హిందూయేతరులు : చింతామోహన్

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి గురించి మాట్లాడేందుకు బండి సంజయ్ ఎవరని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా మోహన్ ప్రశ్నించారు. స్థానిక టీటీడీ పరిపాలన భవనం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీలో 1000 మంది అన్యమతస్తులు ఉన్నారని బండి సంజయ్ చెప్తున్నారని, మీ లెక్క తప్పని,. తిరుమల కొండపై 5వేల మంది అన్య మతస్తులు ఉన్నారన్నారు. వాళ్లు ఎవరు?? ఏం పని చేస్తున్నారో మీకు తెలుసా? తిరుమల కొండకు వస్తున్న భక్తుల మల, మూత్రాలను ప్రతిరోజూ శుభ్రం చేస్తున్నారు. పొట్టకూటి కోసం పది, పన్నెండు వేల రూపాయలకు పనిచేస్తున్నారు. ప్రతి ఆదివారం చర్చికి పోతున్నారు. వాళ్ల ఇళ్లల్లో బైబిల్ ఉంది. మల, మూత్రాలను కడిగి శుభ్రం చేస్తున్న 5000 మంది కార్మికులను తీసేసే దమ్ము నీకుందా?, ప్రశ్నించారు. తెలంగాణ నుంచి మనుషులను తెచ్చి, తిరుమల కొండపై టాయిలెట్లు కడిగించగలవా?, బిజెపి నాయకులకు వేరే మాటలే లేవా? ఎప్పుడు చూసినా, అన్యమతం అన్యమతం అంటూ రచ్చ చేస్తారు, కూటికి లేక, ఉద్యోగాలు లేక ప్రజలు చస్తున్నారు. దాని



గురించి పట్టించుకోండి. ఆలోచించండి అని హితవు పలికారు. ఈ రుణ మాఫీలో లక్ష కోట్లు అవినీతి జరిగింది. ఇందులో సూత్రధారులు ఎవరో, పాత్రధారులు ఎవరో తేల్చాలన్నారు కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, తేజోవతి, ముని శోభ, బాల గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం

ప్రజాశక్తి - పిచ్చాటూరు

బాధిత కుటుంబానికి రూ.5.89 లక్షలు సిరీఫ్ ఫండ్ చెక్కు చేపట్టినట్లు ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం వెల్లడించారు. మంగళవారం పిచ్చాటూరుకు చెందిన మహేంద్రన్‌కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. మహేంద్ర సతీమణి కిడ్నీ సమస్య రావడంతో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ విఫలం కావడంతో మరణించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇళంగోవన్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పద్ద రాజు, వాసు రెడ్డి, రవి రెడ్డి, వెంకటరత్నం, సుమాంజలి, రాజేశ్వరి, డిల్లీ బాబు, రాజేంద్రన్, శ్రీనివాసన్ పాల్గొన్నారు.



శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 16వ తేదీన సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది.

ఈ సందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలతో కలిసి ఈవో జె శ్యామలరావు మీడియాతో మాట్లాడారు. సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారని చెప్పారు.

స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు. ఈ సందర్భంగా అష్టదళపాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, భాను ప్రకాష్ రెడ్డి, నరేష్ కుమార్, శాంతా రామ్, సదా శివరావు, జంగా కష్ణ మూర్తి, జానకి దేవి, మహేందర్ రెడ్డి, సీవీఎస్వో మురళీకష్ణ, డిప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.

తెలుగు బహుజన పార్టీ ఎన్నికల సంఘం షో కాజ్ నోటీసు జారీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్


జిల్లాలో 2019 నుండి గత 6 ఏళ్లలో కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని రిజిస్టర్ చేయబడన గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు భారత్ ఎన్నికల సంఘం షో కాజ్ నోటీసులను జారీ చేసిందని తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.వేంకటేశ్వర ఒక ప్రకటనలో తెలిపారు. గూడూరు, మిట్ట పాలెం వీధి లోని తెలుగు బహుజన పార్టీకి షో కాజు వచ్చినట్లు తెలిపారు. ఈ నోటీసులో ఆ పార్టీ అధ్యక్షులు గానీ, కార్యదర్శి గాని ఈ నెల 16 వ తేదీలోగా ప్రధాన ఎన్నికల అధికారికి అన్నీ రకాల ఆధార పత్రాలతో రాత పూర్వకంగా వివరణ లేఖ అంద జేయాల్సి ఉంటుందన్నారు. వెలగ పూడి, రాష్ట్ర సచివాలయం, 5 వ బ్లాక్ లో ప్రధాన ఎన్నికల అధికారి ఎదుట ఈ నెల 21 లోపు హాజరు కావాలని సూచించారు.

కార్మికులకు అండ ఎర్రజెండా: సిపిఐ

తిరుపతి సిటీ: కార్మిక సమస్యల పరిష్కారం కొరకై నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి జెండా సిపిఐ ఎర్రజెండా అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు అన్నారు. తిరుపతి హమాలీ వర్కర్స్ యూనియన్ సిపిఐ శాఖ మహాసభ లీలామహల్ సర్కిల్ ఎన్ డి రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ రామానాయుడు మాట్లాడుతూ కార్మికులకు అండగా ఎప్పుడూ ఎర్రజెండా ఉంటుందని ఎర్రజెండా అండతో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి విజయం సాధించినట్లు ఆయన గుర్తు చేశారు 1925 డిసెంబర్ 26వ తారీఖున ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించిందని కొనియాడారు నేడు సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా మహాసభలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఈ మహాసభల ద్వారా కార్మిక వర్గ సంక్షేమం కోసం ఎర్రజెండా పోరాటాలను రూపకల్పన చేసుకుని కార్మికులందరూ పోరాటాలకు సిద్ధం కావాలని



పిలుపునిచ్చారు. తిరుపతి నగరం విస్తరణకు జనాభా పెరుగుదలకు కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ పాత్ర పోషించిందని అనేక కాలనీల నిర్మాణం చేయడం ద్వారా నిరుపేదలకు అందరికీ సొంత ఇంటి ఇంటి కోసం ఇళ్ల స్థలాలు పంచిన చరిత్ర సిపిఐ సొంతమని అన్నారు ఈ తరుణంలో మెకానిక్స్ చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తక్షణమే ఉపాధి కల్పించాలని వారు కోరారు ఈ సభలో నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, హమాలీ యూనియన్ నాయకులు బాబు, చిన్నబ్బా, చంద్ర, ఈశ్వరయ్య పాల్గొన్నారు.



అంగన్‌వాడీలను పరిశీలించిన పీడీ

ప్రజాశక్తి - పెళ్లకూరు

మండలంలోని తాళ్వా యిపాడు బీసీ అంగన్వాడీ కేంద్రాన్ని, చిల్లకూరు అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం ఉమెన్స్ అండ్ వెల్ఫే ర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత భాయ్ పరిశీలించారు. చిల్లకూరు గ్రామంలో హైవే నిర్మాణంలో పోయిన భవనానికి ప్రత్యామ్నాయంగా నిర్మిస్తున్న నూతన భవనాన్ని పరిశీలించారు. పిల్లలకు పెడు తున్న ఆహారంలో మెనూను పరిశీలించి, విధి నిర్వహణకు సంబంధించిన కార్యక్రమాలు ఎలా చేస్తున్నారో అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

నేడు కేంద్ర ఆహార పరిశ్రమల శాఖ మంత్రి రాక

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాస్వాన్ రెండు రోజుల తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా రానున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 16న కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి సాయంత్రం ఢిల్లీ ఎయిర్పోర్ట్ నుంచి బయలుదేరి తిరుపతి ఎయిర్పోర్ట్ చేరుకుంటారని, అనంతరం తాజ్ హొటల్ కు చేరుకొని రాత్రి బస చేస్తారని తెలిపారు. 17వ తేదీ ఉదయం 4.30 గంటల సమయం నందు తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారని అనంతరం తిరిగి 7.45 గంటలకు తిరుపతిలోని తాజ్ హొటల్ చేరుకొని ఉదయం 11.10 నుండి 12.30 గంటల వరకు ఐఐటీ, తిరుపతి నందు జరుగు ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమానంతరం మధ్యాహ్నం 2.05 గంటలకు తిరుపతి ఎయిర్పోర్ట్ నుండి తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు.

'క్రోమో మెడికేర్ కంపెనీ'పై విచారణ జరపాలి

ప్రజాశక్తి -రేణిగుంట

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజులమండ్యం పారిశ్రామిక వాడలో సోమవారం నాడు క్రోమో మెడికేర్ కంపెనీ పేలుడు కారణంగా అగ్ని ప్రమాదంలో 60 శాతం శరీరం తీవ్రంగా కాలిపోయి కొన ఊపిరితో చెన్నై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రవీంద్ర, వెంకటేష్ లకు ఒక్కొక్క కార్మికుడికి రూ.50 లక్షలు చొప్పున నష్టపరిహారం కంపెనీ యాజమాన్యం కట్టించాలని, అదేవిధంగా మెరుగైన వైద్యం అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగెరి పుల్లయ్య, రేణిగుంట మండల అధ్యక్షుడు కాంజేరి సెల్వరాజ్, మండల కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్ మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న "క్రోమో మెడికేర్ కంపెనీ యాజమాన్యం" కు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన, ప్రచారం కార్యక్రమాలు చేయవలసి వస్తుందని ఈ సందర్భంగా రేణిగుంట పారిశ్రామిక వాడ ఏపీఐఐసీ అధికారులను సిఐటియు నాయకులు హెచ్చరించారు. ప్రమాదంలో గాయపడిన కార్మిక కుటుంబాలకు సిఐటియు అండగా నిలబడి పోరాటం చేస్తామని తెలిపారు.

పిల్లలకు సర్టిఫికెట్ ఇవ్వండి

ప్రజాశక్తి - వాకాడు

చిట్టమూరు మండలం బయ్య వారి కండిగ గ్రామంలో గత 15 సంవత్సరాల నుంచి ఈగ శ్రీవాని,శ్రీలేఖ ఈ పిల్లలు చదువుకునేందుకు ఇతర ప్రభుత్వ సేవలకు ఆధార్ లేక ఇబ్బంది పడుతున్నారు. వాకాడు మండలంలోని, వాకాడు మండల ఆఫీస్ కార్యలయం నందున్న ఆధార్ సెంటర్ నందు వారికి డామిసిలే సర్టిఫికెట్ ద్వారా ఆధార్ నమోదు చేసి వాకాడు ఎంపీడీవో శ్రీనివాసులు చేత అందించడం జరిగింది. ఇందుకుగాను ఆధార్ సూపెర్వైసోర్ షేక్ మాసూద్, ఆధార్ ఆపరేటర్ – షేక్ రష్మీ కి , వాకాడు ఎంపీడీవో శ్రీనివాసులు గారికి కతజ్ఞతలు తెలిపామని తల్లిదండ్రులు తెలిపారు.



కబడ్డీలో వెరిటాస్ సైనిక పాఠశాల బాలికల జట్టు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తెలంగాణ రాష్ట్రం గద్వాల పట్టణం లోని ఎస్.ఆర్. విద్యా నికేతన్ వేదిక గా జూలై 10 నుండి 12 వరకు ,ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సి.బి.ఎస్.ఇ పాఠశాల ల క్లస్టర్స్-7 బాలికల కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో అండర్ -17 విభాగం లో దాదాపు 32 జట్లు పాల్గొనగా ,ఫైనల్ లో తిరుపతి వెరిటాస్ సైనిక పాఠశాల జట్టు, హైదరాబాద్ శాంతి నికేతన్ పాఠశాల జట్టు తలపడ్డాయి. ఫైనల్ మ్యాచ్ లో తిరుపతి వెరిటాస్ సైనిక పాఠశాల జట్టు విశేష ప్రతిభ కనబరచి విజేత గా నిలిచి బంగారు పతకం సాధించడం తో పాటు సెప్టెంబర్ - 29వ తేదీ నుండి హిమాచల్ ప్రదేశ్ లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికైంది. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన క్రీడాకారులకు పాఠశాల ఆవరణ లో ఏర్పాటు చేసిన అభినందన సభ లో పాఠశాల చైర్మన్ డాక్టర్ బి.శేష రెడ్డి, డైరెక్టర్ బి. శ్రీకర్ రెడ్డి, డీన్ సి జి హెచ్ ఖాన్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఆర్ ఎస్ చక్రవర్తి, వైస్ ప్రిన్సిపల్ ఎస్ నాగార్జున క్రీడాకారులను అభినందించారు.

క్షయ నివారణకు కృషి చేద్దాం: డాక్టర్ చక్రపాణి

ప్రజాశక్తి -రేణిగుంట

క్షయ వ్యాధి నివారణ కోసం అందరం సంఘటితంగా కృషి చేద్దామని రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి . డాక్టర్ చక్రపాణి తెలియజేశారు. మంగళవారం తండ్లం గ్రామంలో క్షయ వ్యాధిగ్రస్తులను డాక్టర్ సందర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకుని గ్రామ సచివాలయం నందు ప్రధానమంత్రి టీ. బీ .ముక్తభారత్ అభియాన్ కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి మైకో బ్యాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్ అనే సూక్ష్మ క్రిమి ద్వారా సంభవించే వ్యాధి అని తెలిపారు. అలాగే ఇది ఒక అంటువ్యాధి అన్నారు. ఇది ఊపిరితిత్తులకు సంబంధించిన, చర్మం నుండి మెదడు వరకు శరీరంలో ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి యొక్క లక్షణాలు దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం , దగ్గుతో పాటు గళ్ళ, దగ్గు వలన రాత్రిపూట చెమటలు పట్టడం, దగ్గుతో పాటు కఫంలో రక్తం పడటం వంటి లక్షణాలు, రెండు వారాలకు మించి దగ్గు ఉంటే వారు తప్పనిసరిగా గళ్ళపరీక్ష చేసుకోవాలని సూచించారు.

చేనేతకు చంద్రబాబు చేయూత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

చేనేత రంగానికి చంద్రబాబు ప్రభుత్వం చేయూత అందించి ఆదుకుంటోందని టీడీపీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.ఎం.ఉమేష్ రావు అన్నారు. పట్టణంలోని పద్మశాలిపేటలో మంగళవారం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఆగస్టు 7వ తేదీ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు, సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్న లక్షలాది చేనేత కార్మికులకు బహుళ ప్రయోజనకరంగా ఉండే త్రిఫ్ట్ పథకానికి సంబంధించిన నిధులను జాతీయ చేనేత దినోత్సవం నాడు విడుదల చేయడం ఇందుకు నిదర్శనమని కొనియాడారు. మిన్నల్ రవి, పేట బాలాజీ రెడ్డి, మునిరాజా యాదవ్ పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా వినాయకసాగర్: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -తిరుపతి టౌన్:

వినాయక సాగర్‌ను ఆహ్లాదకరం గా రూపొంది స్తామని ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. వినాయకసాగర్‌లో మూడు కోట్ల ముప్పయ్ లక్షలతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వ ర్, కమిషనర్ మౌర్యలు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. 2021లో స్మార్ట్ సిటీ మిషన్‌లో భాగంగా స్విమ్మింగ్ పూల్ నిర్మాణంతో పాటు 17.95 లక్షలతో టాయిలెట్స్‌ను నిర్మించగా అవి మంగళవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. వాకర్స్ కోసం ఆప్కాస్ సంస్థ రెండు వేల లీటర్ల సామర్థ్యంతో ఆర్వో ప్లాంటను ప్రారంభించారు. వినాయక సాగర్‌ను సర్వాంగ సుందరంగా తయారు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డిలు కార్పొరేషన్ ను అప్పుల కుప్పగా మార్చారని ఆయన ఆరోపించారు. కార్పొరేషన్ పై నూటయాభై కోట్ల అప్పు తండ్రికొడుకులు రుద్దిపోతే సగం మొత్తం ఇప్పటికే ఎన్డీఏ ప్రభుత్వం చెల్లించిందని ఆయన తెలిపారు. తిరుపతిని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు నారా లోకేష్ లు కట్టుబడి ఉన్నారన్నారు.



స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్

తాత్కాలిక మరుగు దొడ్లు నిర్మించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

స్థానిక విజ్ఞానగిరిపై ఈనెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరగనున్న ఆడికృత్తిక మహోత్సవాలను పురస్కరించుకొని విచ్చేసే భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని హిందూ ధార్మిక మండలి శ్రీకాళహస్తి కన్వీనర్ గరికపాటి రమేష్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఆలయ అధికారులకు వినతిపత్రం అందించారు. మరుగుదొడ్లు లేని కారణంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే భక్తులు మూత్ర విసర్జన కోసం ఇక్కట్లు పడుతున్నారని వాపోయారు. వారికోసం పాత బస్టాండ్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

అక్టోబర్ దర్శన కోటా విడుదల

ప్రజాశక్తి -తిరుమల

అక్టోబర్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేసే వివిధ దర్శనాల, గదుల కోటా విడుదల చేసింది. శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన అక్టోబర్ నెల కోటాను జూలై 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జూలై 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.

ఈ టికెట్లు పొందిన వారు జూలై 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి.

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, వార్షిక పుష్పయాగం టికెట్లను జూలై 22న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. 22న వర్చువల్ సేవల కోటా విడుదల, మధ్యాహ్నం ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్లు విడుదల చేయనున్నారు. జులై 23న మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 24న ఉదయం టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

ఎన్‌జీవో కాలనీలో వాలిన ఫ్లెక్సీ

- స్పందించని మున్సిపల్ అధికారులు


రోడ్డుకు అడ్డంగా వాలిన ఫ్లెక్సీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఫ్లెక్సీ రోడ్డుకు అడ్డంగా వాలిపోయింది. స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవు తున్నారు. వాహన చోదకులకు ఇది పెద్ద అడ్డంకిగా మారింది. ఏ నిమిషంలోనైనా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రమాదం వుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా రాత్రి వేళల్లో ఇది గమనించలేని పరిస్థితిలో ఉండటంతో ప్రమాదం ముంచుకొచ్చే అవకాశం వుంది. పిల్లలు, వృద్ధులు తిరుగుతున్న ఈ ప్రాంతంలో ఫ్లెక్సీ భద్రతా ప్రమాణాలకు విరుద్ధంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి ఎక్కడెక్కడ మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారో వాటిని గుర్తించి తొలగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో ప్రజలు మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్: నెల్లిపూడి గ్రామ సచివా లయాన్ని ఎంపీడీవో సి శ్రీనివాసులు మంగళవారం తనిఖీ చేశారు. విధుల్లో ఎలాంటి అలస త్వం లేకుండా ప్రజలతో సత్సం బంధాలు కలిగి వారి పనులు సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశారు. పలు రిజిస్టర్లు పరిశీలించారు. సచివాలయ సిబ్బంది అత్యవసర పని నిమిత్తం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తే తప్పనిసరిగా అది మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేసి సంబంధిత పంచాయతీ కార్యదర్శికి వివరణ ఇచ్చి వెళ్లాలని సచివాలయ సిబ్బందికి సూచిం చారు. కార్యాలయంలో పరిశుభ్రత పాటించాలని , వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఎంపీడీవో సూచిం చారు. ప్రభుత్వ సర్వేలలో ఎలాంటి అవకతవకలు లేకుండా సకాలంలో పూర్తి చేసి మండలాన్ని ముందంజలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్న, మహిళా పోలీస్ అమరావతి పాల్గొన్నారు.


సచివాలయం తనిఖీ చేస్తున్న ఎంపిడివో శ్రీనివాసులు


రేపు 'జాతీయ బీసీ మహాసభ'ను జయప్రదం చేయండి

- జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి శ్యామ్ సుందర్ రావు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 వ తేదీ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న జాతీయ బీసీ మహా సభకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ లు తరలిరావాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పెరుమాళ్ల పద్మజ యాదవ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మయూరి శ్యామ్ యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ లకు చట్ట సభలలో 50 శాతం, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్ల లో ఓబీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని, కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ లకు ప్రత్యేక బడ్జెట్ కేటా యించాలని, విద్యా ఉద్యోగాలలో మేము ఎంతో మాకు అంత రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ చేపట్టిన జనగణనలో కులగణన చేపట్టి బీసీ జనాభా తేల్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పాల్గొన్నారు.

అన్ని దానాలలో కెల్లా అన్నదానమే మిన్న

ప్రజాశక్తి -రామచంద్రపురం: 'అన్ని దానాలలో కెల్లా.... అన్నదా నమే గొప్ప' అని మండల టిడిపి యు వత నాయ కుడు వసంత కుమార్ నాయుడు అన్నారు. మంగళవారం మాజీ జెడ్పిటిసి అబ్బూరి దేవానంద నాయుడు మండలంలోని సి రామాపురం సమీపంలోని ప్రత్యేక ప్రతిభావంతుల నిలయమైన అక్షయ క్షేత్రంలో రామచంద్రపురం మాజీ జెడ్పిటిసి అబ్బూరి దేవానంద నాయుడు జన్మదిన సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రత్యేక ప్రతిభావంతులను ప్రతి ఒక్కరూ ప్రేమగా ఆదరించాలని కోరారు. అక్షయ క్షేత్రంలో భారీ కేకులు కట్ చేసి,65 మంది ప్రత్యేక ప్రతిభావంతులకు పంచిపెట్టారు. అనంతరం ప్రత్యేక ప్రతిభావంతులకు అన్నం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కే మధుసూదన్ రెడ్డి, కె వేణునాథరెడ్డి, జగదీష్ చౌదరి, ధనుంజయ నాయుడు, బాబు నాయుడు, గిరీష్ కుమార్ పాల్గొన్నారు.


అబ్బూరి దేవానందనాయుడుని సన్మానిస్తున్న దృశ్యం

దేవానందనాయుడికి పలువురి అభినందనలు

ప్రజాశక్తి- రామచంద్రాపురం: మాజీ జెడ్‌పిటిసి అబ్బూరి దేవానంద నాయుడు జన్మదిన సందర్భంగా నగరి ఎమ్మెల్యేతో గాలి భాను ప్రకాష్ తో పాటు, చంద్రగిరి, నగరి నియోజకవర్గాల టిడిపి నాయకులు దుశ్శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ సి జనార్ధన్ చౌదరి, ఆర్ నీలకంట చౌదరి, ఏపీ నాయుడు, కె ధనంజయ రెడ్డి, కే రామిరెడ్డి, చెరుకూరి రవి, అభిమానులు, మిత్రులు పాల్గొన్నారు.

ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు: ఈవో

ప్రజాశక్తి -రామచంద్రపురం (పాకాల): ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ పరిపాలన అధికారిణి ఎస్ యువరాణి పేర్కొన్నారు. శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎస్ యువరాణి మాట్లాడుతూ శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని,అందుకు తగ్గట్టుగా మౌలిక సౌకర్యాలను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారంతో కల్పిస్తామని అన్నారు. దాతల సాయంతో ప్రసాదాలు పంపిణీ చేస్తామన్నారు.



మాట్లాడుతున్న ఈవో ఎస్ యువరాణి

టీటీడీ ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో భక్తులకు అందుతున్న సేవలు, సదుపాయాల నిర్వహణపై మంగళవారం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శ్రీవారి ఆలయం వద్దకు విచ్చేసిన ఛైర్మన్, బోర్డు సభ్యులు అక్కడ భక్తులతో మమేకమై వివిధ సేవా సౌకర్యాలపై ఆరా తీశారు. తిరుమలలో తాగునీరు, అన్నదానం, క్యూలైన్ల నిర్వహణ, పారిశుద్ధ్యంపై భక్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఛైర్మన్ తో మాట్లాడుతూ ఇటీవల తిరుమలలో భక్తుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన సదుపాయాలు, సౌకర్యాలు మరింత మెరుగుపడ్డాయని, అన్నదానంలో అందిస్తున్న అన్నప్రసాదాలు ఎంతో రుచికరంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ తనిఖీల్లో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, జంగా కృష్ణమూర్తి, శాంతా రామ్, నరేష్ కుమార్, జానకీ దేవీ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి: డీఈవో

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించ డానికి ఉపాధ్యాయు లందరూ భాగస్వాములు కావాలని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్ అన్నారు. చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నమోదును పెంచాలని, విద్యార్థుల ప్రగతి నివేదికలను ఎప్పటి కప్పుడు తల్లిదండ్రు లకు తెలపాలన్నారు. విద్యా సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి తోడ్పాటు అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పెంచి పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. మునుపటి విద్యా సంవత్సరంలోని పదవ తరగతి ఫలితాలను ప్రధానోపాధ్యాయులతో చర్చించి, ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలను సాధించటానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారిణి ఎస్‌లలిత కుమారి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఈవో కెవిఎన్‌కుమార్

డాక్టర్ల అనుమతి లేకుండా నిద్ర మాత్రలు విక్రయిస్తే కఠిన చర్యలు

-తిరుపతి జిల్లా డ్రగ్స్ అధికారిణి రీతు



తనిఖీ చేస్తున్న డ్రగ్స్ అధికారిణి రీతు

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్ : డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాప్ యజమానులు నిద్ర మాత్రలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తిరపతి జిల్లా డ్రగ్ అధికారిణి రీతు హెచ్చరించ్చారు. పుత్తూరులోని ఎంబి రోడ్ లోని అల్ట్రాకేర్ మెడికల్ షాపు లో మంగళవారం ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తునిచ్చే మాత్రలు అమ్మినా, కాలం చెల్లిన మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యులు సలహా మేరకు మందులు తీసుకోవాలని కొనుగోలుదారులకు సూచించారు. మందులు కొనుగోలు చేసిన వారికి తప్పకుండా బిల్లులు ఇవ్వాలని, షాప్ యజమాని కనీస కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని సూచించచారు. క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్ ఎప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు.

అక్షర దీపానికి తొంబై ఏళ్లు


బాలకృష్ణారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- గూడూరు టౌన్: వాకాడు మండల కేంద్రం లో ఎన్‌బికెఆర్ సంస్థ లకు తొంబై ఏళ్ల పూర్త య్యా యి. ప్రాణదాత, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, విద్యాదాత పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి 1935, జులై 15న అందరికీ విద్యను అందించాలని దృఢ సంకల్పంతో ముగ్గురితో ప్రయాణమైన ఈ మజిలీ రాత్రి బడిగా మొదలుపెట్టారు. నేడు అంతర్జాతీయ స్థాయిలో ఎన్‌బికెఆర్ సంస్థలకు గుర్తింపు తెచ్చారు. ఈ దినాన్ని పురస్కరించుకొని బాలకృష్ణారెడ్డి సమాధి వద్ద మంగళవారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి కుమారుడు నేదురుమల్లి హిమకుమార్ రెడ్డి, కొడవలూరు దామోదర్ రెడ్డి, పిడుగు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పరంధామ్ యాదవ్

ప్రజాశక్తి -రామచంద్రాపురం (తిరుపతి రూరల్) : చంద్రగిరి నియోజకవర్గ, తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చెరుకుల పరంధామ్ యాదవ్‌ను నియమించినట్లు మండల టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా ఎం శ్యాం బాబు, ప్రధాన కార్యదర్శిగా తోట చిరంజీవి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కన్నెప్పరెడ్డి రవి రెడ్డి, కే ప్రదీప్ రెడ్డి, సి వెంకటేష్, కార్యదర్శిగా డి సాయి కుమార్ రెడ్డి, కోశాధికారిగా పి జయచంద్ర, తెలుగు యువత అధ్యక్షుడిగా ఎం నవీన్, జనరల్ సెక్రెటరీగా ఈ శివప్రసాద్, తెలుగు మహిళ అధ్యక్షురాలుగా కే లక్ష్మీదేవి, జనరల్ సెక్రెటరీగా కే జ్యోతి, రైతు అధ్యక్షుడిగా తిరుపాల్, జనరల్ సెక్రటరీగా వెంకటరమణారెడ్డిని ఎన్నుకున్నారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా చెరుకుల ఢిల్లీ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేసి, స్థానిక ఎన్నికలలో టిడిపి విజయానికి కృషి చేస్తామన్నారు. నూతన కమిటీ సభ్యులకు స్థానిక టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు.

ఘనంగా ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: స్విమ్స్ ప్లాస్టిక్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ పద్మావతి ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ ఆర్‌వికుమార్, రుయా హాస్పిటల్ ప్రొఫెసర్, విభాగాధిపతి ప్లాస్టిక్ సర్జరీ విభాగం డాక్టర్ రవీంద్ర రెడ్డి, స్విమ్స్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ప్రవీణ్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ నాగరాజ్, ముఖ్య అతిథులుగావిచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్‌వి కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్, పునర్నిర్మాణ శస్త్రచికిత్స రంగంలో సాధించిన విజయాలను, వైద్యులు చేసిన కృషిని, ప్రాముఖ్యతను వివరించారు. రుయా ప్లాస్టిక్ సర్జరీ విభాగం విభాగాధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ సర్జరీ వలన కలిగే ప్రయోజనాలు, శస్త్ర చికిత్సల వల్ల కలిగే మార్పులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ప్రవీణ్, బర్డ్ హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్. ఝాన్సీ, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ విజయ, టిటిసిహెచ్ హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సురేఖ, మారుతి హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ రామరాజు, ప్లాస్టిక్ సర్జరీ విభాగపు వైద్యులు, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల, ఫిజియోథెరపి, నర్సింగ్, అల్లైడ్ హెల్త్ సైన్స్ కళాశాల విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పార్టీ ఎలా చెబితే అలా ఉంటా: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పిచ్చాటూరు: తాను టిడిపి ఎమ్మెల్యేగా చంద్రబాబు ఆదేనుసారం ప్రజల మద్దతుతో ఎమ్మెల్యేగా గెలిచానని పార్టీ ఎలా చెబితే అలా ఉంటానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. పిచ్చాటూరు టిడిపి నేతలతో కలిసి మంగళవారం పార్టీ కార్యాలయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనపై కుట్రతో టిడిపికి ఓటు వేయని వారు తనపై రకరకాల ఆరోపణలు, కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నా రన్నారు. పార్టీ పరంగా వచ్చిన పరిశీలకులు, కోఆర్డినేటర్లు, ఎవరు వచ్చినా టిడిపికి ఓటు వేయని వారిని కలుపుకుని పోతున్నారే తప్ప టిడిపికి ఓటు వేసిన వారికి వెన్నుదన్నుగా నిలబడి నాయకులని ప్రోత్స హించడం లేదన్నారు. తనపై కక్షగట్టి మనశాంతి లేకుండా చేస్తున్నారని తన ప్రాణం వున్నంతవరకు సేవ చేస్తూనే వుంటానన్నారు. గ్రూపులు లేకుండా పార్టీని బలోపేతం చేయాలి తప్ప మేమే ఇన్‌ఛార్జి అని చెబుతూ ప్రజలను, అధికారులను మభ్యపెడుతూ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ ఛైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి పద్దు రాజు, ఆయకట్టు ఛైర్మన్ రవి, సుమాంజలి, వాసు రెడ్డి ఢిల్లీ బాబు, రాజేశ్వరి, టిడిపి నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సింగిల్ విండో ఛైర్మన్లు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను మంగళవారం కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కృషితో నామినేటెడ్ పదవులు పొందిన పుత్తూరు రూరల్ మండలం తడుకు సింగల్ విండో ఛైర్మన్ సి కరుణ యాదవ్, పరమేశ్వర మంగళం సింగిల్ విండో ఛైర్మన్ ఎస్ మోహన్ రాజు, డైరెక్టర్లుగా ఏ భాస్కర్, విజయ్ భాస్కర్ రెడ్డి, చెర్లోపల్లి సొసైటీకి నరేంద్ర రెడ్డి, వడమాల పేట కాయం సొసైటీకి అమావాస్య రాజశేఖర్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య. చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి చినబాబు, తడుకు సర్పంచ్ వెంకటేష్ బొబ్బిలి యాదవ్, మాజీ ఎంపీటీసీ గజపతి పాల్గొన్నారు.

బిఎల్‌ఓలకు అవగాహన

ప్రజాశక్తి -దొరవారిసత్రం : ఎన్నికల నిర్వహణపై మండలంలోని 41 మంది బిఎల్ ఓ లకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం తహశీల్దారు శైలకుమారి, సూళ్లూరుపేట నియోజకవర్గం ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు అర్చన ఆధ్వర్యంలో నిర్వహించారు. బిఎల్‌వోలకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కలిగించేందుకు మాస్టర్ ట్రైనర్ ఆర్ఎన్‌క్రిష్టి బిఎల్‌వోలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 41 మంది బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఛైర్మన్‌గా కరుణాకర్ రెడ్డి



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గూడూరు నెం 24 పి ఏ సిఎస్ ఛైర్మన్ గా అల్లూరు కరుణాకర్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయనతో పాటు సభ్యులుగా దువ్వూరు రవీంద్ర రెడ్డి , బచ్చల రవీంద్ర రెడ్డి లను నియ మించారు. పాలక వర్గం ఏర్పాటు కావడంతో సొసైటీలో పాలన గాడిలో పడిందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పలువురు ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



ఫెన్సింగ్ ఏర్పాటు

ప్రజాశక్తి -బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరు గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం చుటూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నట్టు గ్రామ పంచాయతీ కార్యదర్శి మునెమ్మ తెలిపారు. సంపద తయారీ కేంద్రం చెరువు పక్కనే ఉండటంతో పశువులు, పందులు, కుక్కలు ప్రవేశించి చెత్తను చెల్లాచెదురు చేస్తున్నాయని, దీంతో ఇబ్బందిగా ఉందని తెలిపారు. పంచాయతీ నిధులతో సంపద తయారీ కేంద్రం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫెన్సింగ్ ఏర్పాటుతో జంతువుల బెడద తీరుతుందని తెలిపారు. త్వరలో చెత్తతో వర్మికంపోస్టు ఎరువులను తయారు చేసి విక్రయిస్తామన్నారు.

సుపరిపాలనకు తొలి అడుగు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: మండలంలోని ఉస్తి కాయల పెంట పంచాయతీలో 'సుపరిపాలనలో తొలి అడుగు'ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మంగళవారం ప్రారంభిం చారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలు, చేసిన అభివృద్ధి పనులు వివరించారు. ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. మండలంలో అభివృద్ధి పనులు 70 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.


ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ముగిసిన బ్రిడ్జ్ కోర్స్

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో నూతనంగా పిజి కోర్సుల్లో ప్రవేశించిన విద్యార్థులకు వారం రోజులపాటు అన్ని విషయాలపై సమగ్రంగా బోధించే బ్రిడ్జ్ కోర్స్‌ను మంగళవారం విశ్వవిద్యాలయంలోని చెలికాని అన్నారావు సభాభవనంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్ల మాట్లాడుతూ విద్యార్థులకు వారం రోజులపాటు సంస్కృత భాష, సంస్కృతంలో ఉన్న 14 శాస్త్రీయ అంశాలకు సంబంధించిన పరిచయాత్మక బోధన ఈ వారం రోజులపాటు చక్కగా నిర్వహించామన్నారు. 19 మంది అధ్యాపకులు 19 శాస్త్ర విషయాల పైన ఈ వారం రోజుల పాటు చక్కటి పరిచయాత్మక బోధన చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ గా వ్యాకరణ విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ పంకజ్ కుమార్ వ్యాస్, సహాయక ఆచార్యులు డాక్టరు యశస్వి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కష్టపడండి.. గెలుపు మనదే: మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: 'వైసిపిలో శాఖాపరమైన పదవులు పొందిన వారు కష్టించి పని చేస్తే వచ్చే ఎన్నికల్లో గెలుపు మనదే' అని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. వైసీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా బూత్ కమిటీ సెక్రటరీగా మధు మోహన్ రెడ్డిని నియమించగా మంగళవారం ఆయనను స్థానిక వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్కరించారు. మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ల నాయుడు, ముని రాజా, అంకయ్య, రంగయ్య, శేఖర్ రెడ్డి, నారాయణ, రామ్మూర్తి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

క్రైం న్యూస్

ఆగి ఉన్న వాహనాలపై దూసుకెళ్లిన మినిలారీ

- ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: ఆగి వున్న వాహనాలపైకి మినీ లారీ దూసు కెళ్లడంతో ఒకరు మృతి చెందగా మరొ కరు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. చెన్నయ్‌కి వెళుతున్న ఓ మినీ లారీ పరమేశ్వర మంగళంను సమీపిస్తుండగా ముందు ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొంది. ఈ ఘటనలో దిగువ కనకంపాలెంకు చెందిన టి అవనాక్షయ్య (55) అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ఆగని లారీ అతి వేగంగా హోటల్ ముందు ఆగి వున్న రెండు కార్లను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో కూర్చొన్న రాజు తీవ్రంగా గాయపడ్డాడు. వాహనాలు ధ్వంసం అయ్యాయి. గాయాలపాలైన రాజును చికిత్స నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ప్రమాదంలో మృతి చెందిన అవనాక్షయ్య

పరిసరాలు శుభ్రంగా ఉంచాలి : ఎంపీడీవో

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ వెంకటరత్నమ్మ సూచించారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆమె మంగళవారం బుచ్చినాయుడుకండ్రిగ గ్రామంలోని పారిశుధ్య కార్మికులతో కలిసి ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలేవరూ చెత్తను బయట పారవేయకుండా తడి, పొడి చెత్తలను వేరుచేసి డస్ట్ బిన్ లో వేయాలన్నారు. పారిశుధ్య కార్మికులు మీ ఇంటి దగ్గరకు వచ్చినప్పుడు అందివ్వాలన్నారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్తతో వర్మికంపోస్టు ఎరువులను తయారు చేసి విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చిరంజీవి. ఉప సర్పంచ్ వంశీ నిరాజా పాల్గొన్నారు.

ఈకేవైసీ చేయించుకోవాలి - తహశీల్దారు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం లబ్ధి కోసం రైతులంతా తప్పనిసరిగా సమీపంలోని ఆర్ఎస్కే, ఈ సేవ కేంద్రాల్లో ఈ కే వైసీ చేయించు కోవాలని తహశీల్దా రు శ్రీదేవి తెలిపారు. మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఆధార్ సక్రమంగా లేనివారు 529 మంది ఉన్నారని, వీరంతా ఆధార్ సరిచేసుకోవాలని, చనిపోయిన వారు 579 మంది ఉన్నారని, వారి వారసులు సంబంధించిన పత్రాలు సమర్పించి వారి పేరును నమోదు చేనుకోవాలని సూచించారు. బయట ప్రాంతాలకు చెందిన వారు 171 మంది రైతుల వినతి పత్రాలను పరిశీలిస్తున్నామని వీరు కూడా ఈకేవైసీ చేనుకోవాలని తెలిపారు. వీఆర్ ఓలు, గ్రామ కార్యదర్శులు వీరి ఆధార్‌ను సరిచేసి, ఈకేవైసీ చేయించాలన్నారు. వారం లోపు నమోదు చేయించుకోకుంటే అన్నదాత సుఖీభవ పథకం రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట రత్నమ్మ, ఎపీఎం మునెయ్య పాల్గొన్నారు.